షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 7 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అత్యంత వృద్ధుడు

- 78 ఏళ్ల వయస్సులో గెలుపొందిన ట్రంప్
- ఒకే టర్మ్‌లో రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్న మొదటి వ్యక్తి ట్రంప్
- కమలాహారిస్‌పై విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్
- రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్న ట్రంప్..

## పదెకరాలకే రైతు భరోసా!

- మార్గదర్శకాలు సిద్ధం అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కార్
- నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ.
- పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది
- పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సన్నద్ధం



హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబ రోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది. రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ.20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు - మిగతా3లో



## సైబర్ మోసాలపై అవగాహన

- ఆ పని చేసి కోట్ల రూపాయలు వెనక్కి తెప్పించాం: మంత్రి శ్రీధర్ బాబు..
- టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయి
- ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారు
- "సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి

హైదరాబాద్

సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 (హ్యాక్ 2.0)ను జ్యోతి ప్రజ్వలన చేసి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. - మిగతా3లో

## బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదు



- కుటుంబ సర్వే పేరుతో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోంది: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీత
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మండిపాటు
- రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



## నిలిచిపోయిన మద్యం సరఫరా

హైదరాబాద్

సాంకేతిక సమస్య కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. మద్యం డిపోల నుంచి డీలర్లు మద్యం తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మద్యం సరఫరా పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం రాత్రిలోపు సర్వర్ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



## మధ్యతరగతి విద్యార్థులకు శుభవార్త..

- పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం
- ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి'
- దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు
- రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ

గత ప్రభుత్వం ఇచ్చిన టెండర్‌పై

## సర్కార్ కీలక నిర్ణయం

- 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
- మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ జీవో జారీ
- హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు
- త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం

- ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాలు
- ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్లాన్
- ఇప్పుడు అమలు చేయబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో ఎత్తు.
- ప్రస్తుతానికి అందరికీ రేషన్ కార్డులు లేనందున ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దీన్ని చేర్చడం లేదు
- తర్వాత విడుత నుంచి మాత్రం రేషన్ కార్డు కంపల్సరీ చేయబోతున్నట్టు స్పష్టం



హైదరాబాద్

తెలంగాణలో ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అమలు ఒక ఎత్తు అయితే ఇప్పుడు అమలు చేయబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో ఎత్తు. ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అందుకే నిబంధనల్లో కాస్త సడలింపులు ఇస్తోంది. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి సిద్ధమవుతున్న మంత్రి ప్రకటించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మాట్లాడిన గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ గుడ్ న్యూస్ చెప్పారు. రేషన్ కార్డు లేకపోయిన పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అయితే మొదటి విడతకు మాత్రమే ఇది పరిమితం అవుతుందని తెలిపారు మంత్రి. ప్రస్తుతం జరుగుతున్న కుటుంబ సర్వే పూర్తి అయిన తర్వాత అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి అందరికీ రేషన్ కార్డులు లేనందున ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దీన్ని చేర్చడం లేదన్నారు. - మిగతా3లో



## 370 అధికరణ పునరుద్ధరణపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదం

- విపక్ష బీజేపీ సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళం మధ్య ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం
- ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి
- జమ్మూకశ్మీర్‌కూ స్పెషల్ స్టేటస్ కావాలి
- ఉప ముఖ్యమంత్రి చౌదరి

# రైతు సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

...బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 6:** తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలేరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తూ మాట్లాడుతూ సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో ఏర్పాటు చేయాల్సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పుడు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే చాలా వరకు రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించారని దీంతో పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మిగిలి ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కూడా లేకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధాకరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకుండా దళారులనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రైతులకు



ఇచ్చిన ఎన్నో హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని దుయ్యబట్టారు. రైతులను కష్టాలు పెట్టిన ఏ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు నిలబడిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ రైతు సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్ శక్తి కేంద్రం ఇంచార్జి వడ్డేపల్లి కిషన్ మండల నాయకులు కంతి రవి అమరేందర్ సారయ్య కృష్ణమూర్తి పరశురాములు శివ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించిన జిల్లా పశు వైద్యాధికారి కృష్ణ

**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు ప్రతినిధి నవంబర్ 06:** అడ్డ గూడూరు మండల పరిధిలోని జానకి పురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 32 ఎదకు రానివి 21 ఎదకు వచ్చిన గర్భం దాల్చని పశువులకు నిపుణులైన పశు వైద్యులచే పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. 122 పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్ట ల నివారణ మందులు వేశారు. రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించారు. పాడి పశువులకు విటమిన్ ఇంజెక్షన్ లు ఇచ్చారు పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ



మిశ్రమాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు వి ఏ ఎస్ అనిల్ రెడ్డి సార్ వి ఎల్ వో శ్రీరాములు వి ఏ ఈశ్వరయ్య గోపాల మిత్ర సూపర్ వైజర్ మర్రి మహేష్ గోపాల మిత్రులు బండి కొమురయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్య సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిద్దాం

-పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు




**షణ్ముఖ వెలుగు హన్మకొండ ప్రతినిధి నవంబరు 06:** విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ తమ అమూల్యమైన ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని విద్యార్థి వీరుల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా శాస్త్రీయ విద్య సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడాలని పిడియస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడియస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ అలువాల నరేష్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో పాలకులు విద్యార్థులకు ఉచిత నాణ్యమైన సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయికరించి భావిభారత పౌరుల మెదళ్లలో కుల మత విష బీజాలు నాటుతూ పౌరుల ప్రశ్నించే తత్వాన్ని,ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తూ దేశ లౌకిక వ్యవస్థను ధ్వంసం చేస్తూ విద్యార్థులను కుల మతోన్మాదులు గా మార్చుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల గత మూడు సంవత్సరాల 6,500 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్ షిప్ లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలపై నిర్లక్ష్యం వహిస్తూ దళిత గిరిజన బడుగు బలహీన ముస్లిం మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలు దూరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జి రెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జె.సి.ఎస్) శ్రీపాద శ్రీహరి కోలా శంకర్ దుస్సా చేరాలు బొమ్మ సాంబయ్య రంగవల్లి మారోజు వీరన్న లను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు వినయ్ హర్ష బాలు వంశీ శివాజీ కార్తీక్ లు ప్రసంగించగా నాయకులు మనోహర్ రాఘవ రాజేష్ ప్రకాష్ వినయ్ అజయ్ సాహితి చందన వైష్ణవి నందిత భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పలు గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన కలెక్టర్

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 06:** సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములై ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం పాత మగ్దుంపురం గ్రామంలో చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో పర్వతగిరి మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణ కులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటి లోని వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో



నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వే చేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. జిల్లాలోని 3 అర్బన్ (జిడబ్ల్యూ ఎంసీ వర్ధన్నపేట నర్సంపేట మునిసిపాలిటీ లు) 11 మండలాల్లోని మొత్తం సుమారు 2 లక్షల 64 వేల ఇండ్ల సర్వే నిర్వహణకు 1841 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసి సర్వే నిర్వహణకు 1841 మంది ఎన్యూమరేట్ లును నియమించామని రిజర్వ్ లో 184 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 184 మంది రిజర్వడ్ లో 20 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు గా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణన కు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేట్ బ్లాక్ గా కేటాయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్ పి సీఈఓ సర్వే నోడల్ అధికారి రామిరెడ్డి సిపిఓ గోవింద రాజన్, ఎంపిడిఓ లు తహశీల్దార్లు సంబంధిత అధికారులు సూపర్వైజర్ లు గణకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొననున్న జేఎంజే విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 06:** ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు కొంపల్లి మేడ్చల్ లో జరుగు 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ టోర్నమెంట్ సెలక్షన్స్ అండర్-14 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎంజే పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. బాయ్స్ విభాగం నుండి నిఖిల్ పాల్గొననుండగా గర్ల్స్ విభాగంలో జయ శ్రీ నవ్య శ్రీ తబస్సుమ్ వైష్ణవి అనుశ్రీ లు పాల్గొంటారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యాట సందీప్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి మద్ది నేని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## వేం పేట నుండి అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

పక్కా సమాచారంతో పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబరు 06 :** మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి కి అందిన సమాచారం మేరకు మెట్ పల్లి మండలం వేం పేట చుట్టుపక్కల గ్రామాల్లో పద్మ రంజిత్ కుమార్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని ప్రజల వద్ద తక్కువ ధరకు కొని మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్మడానికి తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న సిఐ నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో టిఎస్ 07 యూఎఫ్ 6840 టాటా మ్యాజిక్ ఆటో తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి ఆటోను సీజ్ చేసి తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించనున్నట్లు ఈ రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పజెప్పనునట్లు ఇకపై అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని ఎవరైనా తరలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్ఐ చిరంజీవి ఏ ఎస్సై బేగ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 06:** మల్లాపూర్ మండలంలోని రాఘవ పేట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన గడ్డం లక్ష్మీ రాజం కుటుంబాన్ని మరియు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి నుండి ఇటీవలే డిశ్చార్జి ఐన నత్తి నర్సారెడ్డి బోయిని రాయమల్లు లను పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని ఆయా కుటుంబాలకు భరోసా గా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్స్ నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు కుమార్ మాజీ మార్కెట్ డైరెక్టర్ బైరి రాకేష్ నాయకులు సోమా సతీష్ శ్రీనివాస్ లోక రవి మాజీ ఉప సర్పంచ్ అమీన్ గంధం రమేష్ సుద్దు రాజారెడ్డి దేవరెడ్డి గంగాధర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 06:** వరంగల్ జిల్లా ఖానా పురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ప్రారంభించారు. ఖానాపురం మండలంలోని ఖానా పురం ధర్మరావు పేట బుధరావుపేట మంగళవారి పేట గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ ఛైర్మన్ దేవినేని వేణు కృష్ణ సీఈఓ ఆంజనేయులు డైరెక్టర్లు వేములపల్లి సునీత రాజు మేకల కుమారస్వామి బుద్దె తిరుపతి సొంటి లక్ష్మణ్ మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు రైతులు సంఘ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పరిశీలించిన అడ్డ గూడూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణ



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు నవంబరు 06:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన అడ్డ గూడూరు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కృష్ణ మండల పరిధిలోని చౌళ్ళ రామారం చిన్నపడిశాల జానకీపురం గ్రామాలలో జరిగే ఇంటింటి సర్వే ను సందర్శించి సర్వేను పరిశీలించారు. ఎటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లను కోరారు. సర్వే చేయడం కోసం ఇండ్లను గుర్తించే కార్యక్రమంలో భాగంగా బుధవారం 4621 కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన నర్సంపేట విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 06:** ఓ సిటీ మైదానంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వరంగల్ జిల్లా స్థాయి పోటీలలో నర్సంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నుండి ఖో -ఖో పోటీలో అంగోత్ సంధ్య (17 సంవత్సరాలు లోపు) బాలికల విభాగం నుండి శివరాం బాలుర విభాగం నుండి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ ఎంపిక కావడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు కందుల స్వామి ని విద్యార్థులతో పాటు అభినందించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు మాట్లాడుతూ చదువుతో పాటు శారీరక మానసిక దృఢత్వం గా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం అన్నారు. ఈ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఇచ్చే యోగ్యతా పత్రాలు విద్యార్థులకు భవిష్యత్తులో కూడా ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. అరుణ కుమారి బి. రాజేష్ యస్. వాణి షౌరి అసంతిన బి. సురేష్ కుమార్ రవీందర్ రెడ్డి బి. రాజమౌళి సుజాత నిర్మల స్వరూప పద్మ శ్రీలత దివ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 06:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వే బుధవారం మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ప్రారంభించారు. మున్సిపల్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జూనియర్ అసిస్టెంట్లు సి ఎల్ ఆర్పి లు అర్పీల సర్వేలో భాగంగా పట్టణంలోని వార్డులలో ఇంటింటా తిరుగుతూ స్టిక్కర్స్ అంటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు ఎటువంటి దుష్ప్రచారాలు ప్రబలకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి ఫోర్స్ లేకుండా తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు మేనేజర్ జి రాజిరెడ్డి,డి నరేష్ టీపివో శ్రీధర్, టీ పి ఎస్ ప్రదీప్ కుమార్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ వాణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకోం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబర్:06:** ఆబాది జమ్మికుంట బండ్ల చెరువులో బుధవారం రోజున చేప పిల్లలను కలిపే కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని మాట్లాడుతున్న సందర్భంగా దేశిని స్వప్న కోటి తో పాటు కాంగ్రెస్ లీడర్ లందరూ అడ్డుకొని టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూంలు ఎందుకు ఇవ్వలేదు దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు బీసీ బందు అందరికీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం టీఆర్ఎస్ పార్టీ ప్రోగ్రాం కాదు అని అడ్డుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి ప్రజలందరికీ న్యాయం జరిగేలా గా చేస్తున్న సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తుంటే ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రతిసారి విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు మాట్లాడుతున్నాడు ఇంకోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పైన అధికార కార్యక్రమంలో మాట్లాడితే సహించబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ లు స్వరూప శ్రీహరి పిట్టల శ్వేత రమేష్ శ్రీపతి నరేష్ పొనగంటి సారంగం పొనగంటి రాము కుదాడి రాజన్న దిడ్డి రాము రావి కంటి రాజు గుల్లి పుల్లమ్మ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ ముదిరాజ్ సహకార సంఘం జిల్లా కార్యదర్శి రాకేష్ ఎండి సలీం ముద్దమల్ల రవి అజయ్ లింగా రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

# అంబరాన్నంటిన స్వర్ణాభరణాల ఊరేగింపు







అలంకార ప్రియుడి గా కురుమూర్తి రాయుడు

గోవింద నామస్మరణతో మార్మోగిన దారి పొడుగునా గ్రామాలు

ఆభరణాల ధగధగ తో పులకించిన కాంచన గుహ

కన్నులపండువగా కురుమూర్తి బ్రహ్మోత్సవాలు

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 06:** పేదల తిరుపతి గా విలసిల్లుతున్న కురుమూర్తి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే కురుమూర్తి స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం నుంచి స్వామి వారి ఆభరణాలు పల్లెపల్లెల ప్రజలు ఆరాధ్యదైవంగా భావించే కురుమూర్తి జాతర పురస్కరించుకుని స్వామి వారి ఆభరణాల ఊరేగింపు గా తీసుకెళ్లారు. చిన్న చింతకుంట మండలం అమ్మ పూర్ గ్రామ సమీపంలోని వెలిసిన తిరుపతి గా పేరుగాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల వేడుకల్లో ప్రధాన ఘట్టమైన అలంకార మహోత్సవం ఊరేగింపులో భాగంగా ముక్కెర వంశస్థులు బహూకరించిన బంగారు ఆభరణాలను స్వామి వారికి అలంకరించడం ప్రత్యేకత. శతాబ్దాల నుంచి బ్రహ్మోత్సవాలకు ఆత్మకూరు కు ఎనలేని అనుబంధం సంస్థానాధీశుల కాలం నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ ప్రధాన ఘట్టాలన్నీ ఆత్మకూరు నుంచే నిర్వహిస్తారు.అలంకార మహోత్సవంలో భాగంగా ఆత్మకూరు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి ఆరంభమయ్యే వేడుకను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి వేలాది గా భక్తులు తరలివచ్చారు. బ్యాంకు సురక్షిత లాకర్ లో భద్రపరిచిన స్వామి స్వర్ణా భరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీసి బ్యాంకు నుంచి కురుమూర్తి కొండకు చేరే వరకు నిర్వహించే ఆభరణాల ఊరేగింపులో గ్రామగ్రామానా ప్రజలు నీరాజనాలు పలికారు. కురుమూర్తి వేంకటేశ్వర స్వామికి ముక్కెర వంశపు రాజులు పలు స్వర్ణాభరణాలను సమర్పించారు. అందులో కిరీటం కోర మీసం హస్తాలు,భుజ కీర్తులు శంకు చక్రాలు పచ్చలు వజ్ర వైఢూర్యాలు పొదిగిన హారాలు ముత్యాల హారాలు మొల గజ్జెలు ఉంటాయి. ఎస్‌బీఐ లో భద్రపరిచిన స్వర్ణాభరణాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు పాలక మండ సభ్యులు,అధికారులు వంశస్థులు స్వర్ణాభరణాల పెట్టె ను తలపై పెట్టుకొని పోలీసుల బందోబస్తు మధ్య సంప్రదాయ వాయిద్యాలైన కుర్వ డోళ్లు,భాజా భజంత్రీలు మేళతాళాల మోతలు ఓ వైపు.. మరోవైపు శివ సత్తుల పూనకాలు,డీజే సౌండ్ హోరు పటాకుల మోతతో ఆద్యంతం అట్టహాసంగా సాగింది. పట్టణంలో ఊరేగింపు తో చెరువు కట్టపై కి చేరగానే చెరువులోని పరమేశ్వర స్వామికి అభిముఖంగా ఆభరణాలను ఉంచి పూజలు చేసి,పూజల అనంతరం ఆభరణాల పెట్టె ఆత్మకూరు నుంచి కొండగట్టుకు కొత్తపల్లి దుప్పల్లి మీదుగా ఊరేగింపు కొనసాగింది.దుప్పల్లిలో పూజలందుకొని సంస్థానాధీశులైన అమ్మా పురం రాజా వారి స్వగృహంలో ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఊరేగింపు అమ్మాపూర్ గ్రామం మీదుగా కురుమూర్తి జాతర మైదానానికి చేరుకుంది. అనంతరం దేవర గట్టు మెట్ల వద్ద ఆలయ అర్చకులు వేద పండితులు ప్రముఖులు ఆభరణాలకు ఘన స్వాగతం తో ఆభరణాల పెట్టె ను గుట్టపై నున్న కాంచన గుహకు తీసుకువెళ్లారు. అనంతరం స్వామి వారికి ఆభరణాలను లెక్కింపు చేసి పూజలు చేసి స్వామి వారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 06:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మర్థ నర్సింంహా రావు గౌడ్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాద వశాత్తు కింద పడగా తీవ్ర గాయాల పాలయ్యాడు. కాగా విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించారు ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన నర్సింహా రావు గౌడ్ వివరాలను ఎక్స్గ్రేజ్ బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రే షియా నిధులను వెంటనే విడుదల చేయాలని, కల్లు గీత కార్పొరేషన్ కు వెంటనే చైర్మన్ ను నియమించాలన్నారు. గాయపడిన గీత కార్మికుడికి ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ గురిజాల గౌడ సంఘం అధ్యక్షులు మంచిక దేవేందర్ గౌడ్ కార్యదర్శి గోడిశాల సంతోష్ గౌడ్ గోడిశాల శ్రీనివాస్ గౌడ్,నర్సంపేట మోకుదెబ్బ ఖానా పురం మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్ మేరుగు గంగాధర్ గౌడ్ జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్ జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్ మర్ద రవి గౌడ్ మచ్చిక కుమారస్వామి గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ సంపత్ గౌడ్ రాజేశ్వర్ గౌడ్ లింగమూర్తి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వేముల వేణు గౌడ్ మర్ద కుమారస్వామి గౌడ్ వెంకట్ నర్సు గౌడ్ అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నా ప్రాణం పోయినా
# ఫర్వాలేదు దళితులకు అండగా ఉంటా

- 9వ తారీఖున టెంటు వేసుకొని ఇంటి వద్ద ఉంటా దరఖాస్తులు ఇవ్వండి
- దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వం
- రైతు పండించిన ప్రతి గింజ కొనాలి, బోనస్ ఇవ్వాలి
- ప్రభుత్వం పై నమ్మకం లేకనే ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటున్నారు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెల్లడి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 06:** దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హుజూరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజూరాబాద్ లోని సుమారు 20 వేల కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తుందన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు తనపై కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని బద్నాం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలు పలుమార్లు దళిత బందు పై ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని వెంటనే నియోజకవర్గంలోని దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 9న తాను హుజురాబాద్ లోని ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్ కు అందజేస్తామన్నారు. ఈనెల 20 లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నలభై శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగిలిన అరవై శాతం రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో తొంభై శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు బీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగముంచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకో కుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ నాయకులు కౌన్సిలర్ లు అపరాధ ముత్యం రాజు తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ్ర నరేష్ తొగరు సదానందం మారపల్లి సుశీల, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## మొగిలిపేట గ్రామ శివారులో 10 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 06:** మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజున మండలంలోని మొగిలిపేట గ్రామ శివారులో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయని పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే అట్టి బియ్యాన్ని నిల్వ ఉంచిన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన కడమంచి లచ్చన్న అను వ్యక్తిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఇట్టి తనిఖీల్లో మల్లాపూర్ పోలీసులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల చేతుల మీదుగా

# 'పద్మ రాగ రెస్టారెంట్ & బాంక్వెట్' ప్రారంభం

**చిన్నారులకు బ్యాగ్స్ యూనిఫామ్స్ పంపిణీ**
**వ్యాపారంలో నూ సామాజిక బాధ్యత**
**ఇక ఈ రెస్టారెంట్ నోరూరించే రుచులకు నెలవు**





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 06** భోజన ప్రియులకు నోరూరించే ఆహార పదార్థాలు అందించడమే లక్ష్యంగా కొంపల్లి లోని డీ మార్ట్ వద్ద ఆధునిక రించిన 'పద్మ రాగ రెస్టారెంట్ %డ% బాంక్వెట్' ను ఆదర్శ ఫౌండేషన్ కు చెందిన అనాధ పిల్లల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ యూనిఫామ్స్, పుస్తకాలు షూస్ పంపిణీ చేశారు. పిల్లలకు రెస్టారెంట్ లోని రుచికరమైన వివిధ రకాల వంటకాలను వడ్డించారు. ఈ సందర్భంగా పద్మరాగ గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటుందన్నారు. ఆదర్శ ఫౌండేషన్ చిన్నారులు రెస్టారెంట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ చర్య సమాజం పట్ల పద్మరాగకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. భోజన ప్రియులకు రుచికరమైన ఆహారాన్ని అందించడమే కాకుండా సామాజికంగా సానుకూల ప్రభావాన్ని చూపించడం కూడా మా లక్ష్యమన్నారు. అహ్లాదకరమైన డైనింగ్ అనుభవాన్ని అందించనున్నామని చెప్పారు. ఈ వేదిక ఆకర్షణీయమైన, ఆధునిక శైలిలో ఉందన్నారు. అనేక రుచులలో కూడిన మెనూ కలదన్నారు. ఈ వేదికలో ఉన్న బాంక్వెట్ హాల్లో వివాహాలు, కార్పొరేట్ ఈవెంట్లు, సామాజిక సమావేశాలు చేసుకోవచ్చన్నారు. 130 మంది అతిథులకు ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యంతో ఇది పునరుద్ధరించబడినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ చక్రధర్, జగదీష్, ఎంవీ రావు, నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ రెస్టారెంట్ ఆత్మీయమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. సంప్రదాయ అలంకరణను ఆధునిక శైలిలో సమన్వయం చేశామన్నారు. ఆహ్లాదకరమైన లైటింగ్, ఆకర్షణీయమైన ఫర్నీచర్, అనువైన లేఅవుట్ ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. సంప్రదాయ రుచులు, ఆధునిక డైనింగ్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మెనూ రూపొందించామని తెలిపారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను భోజన ప్రియులు ఆస్వాదించవచ్చన్నారు. ఈ రెస్టారెంట్‌కు విచ్చేసే అతిథులు విస్తృతమైన బఫేను ఆస్వాదించవచ్చని తెలిపారు. ఇందులో ప్రాంతీయ, అంతర్జాతీయ వంటకాల స్ఫూర్తితో అనేక రకాల స్టార్టర్లు, ప్రధాన కోర్సులు, డెజర్టలతో కూడిన విస్తృతమైన బఫేను ఆనందించవచ్చని చెప్పారు. తందూరీ ప్రత్యేకతలైన మాంసాహారం, పనీర్, సుగంధ మసాలాలతో కూడిన బిర్యానీలు, బటర్ చికెన్, పనీర్ టిక్కా మసాలా వంటి రిచ్, ఫ్లేవర్ ఫుల్ కర్రీలు, ప్రత్యేక శాకాహార, మాంసాహార వంటకాలు కలవన్నారు. గులాబ్ జామూన్, రస్ మలై వంటి సంప్రదాయ రుచులు, సమకాలీన డెజర్ట్స్ ఉన్నాయని చెప్పారు. భోజన ప్రియులకు ప్రతి సందర్శన ప్రత్యేకంగా ఉంచేందుకు మెనూలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. సీజనల్ స్పెషల్ డిష్‌లు, ప్రముఖ వంటకాలు ఉన్నాయన్నారు. దీంతో మళ్లీ మళ్లీ వచ్చేందుకు ఆసక్తి చూపుతారని తెలిపారు. పద్మరాగ ప్రస్తుతం కేపీ హెచ్ బీ కొంపల్లి, కొండాపూర్ లో ఉందన్నారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నాయన్నారు. ప్రతి సందర్శనను ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో అనుభవించ దగ్గ జ్ఞాపకంగా మార్చడం మా లక్ష్యమన్నారు. పద్మరాగను భోజన ప్రియులకు ప్రీతిపాత్రమైన గమ్యస్థానంగా నిలిపడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఫౌండేషన్‌కు చెందిన యాభై మంది పిల్లలు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 12 వేల హామీని అమలు చేయాలి సిఐటియు**
**కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కాని లక్ష్మణ్**





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 06:** గాజుల రామారం చౌరస్తా ఈ ఎస్ఐ హాస్పటల్ దగ్గర ఆటో డ్రైవర్ లు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జెండాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల జీవనం దుర్భరంగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తామన్న వాగ్దానం ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదని ఇంకో పక్కన నో పార్కింగ్ సిగ్నల్ జంపింగ్ పేరుతో వేళల్లో చలాన్లు వస్తున్నాయని నగరంలో చాలా ప్రాంతాల్లో ఆటో స్టాండ్ లు రోడ్డు వెడల్పు లలో పోతున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆటో కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజయ్య ఆటో యూనియన్ నాయకులు ఖలీల్ సద్దాం, వినయ్, అస్లాం సిరాజ్, గోపాల్, సదానంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి మహేందర్



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 06:** ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో, పిడి శ్రీనివాస్ తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో బుధవారం అండర్ 14 బాలుర కబడ్డీ జోనల్ సెలక్షన్ లలో మహేందర్ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. నవంబర్ 7 వ తేదీ నుండి యాదాద్రి భువనగిరి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి నవంబర్ 06:** ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. మామడ మండలం న్యూ సాంగ్వి లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్ లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ జిల్లాలో



ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**షణ్ముఖ వెలుగు నిర్మల్ టౌన్ ప్రతినిధి నవంబరు 06:** గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించాలన్నారు. అవసరమైన మందులను అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణుల పై నిరంతర పర్యవేక్షణ ఉంచి, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన గర్భస్థ మహిళల మరణాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ గర్భిణులను ఫోన్ల ద్వారా సంప్రదించి వారి ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి సరిపడిన వైద్య సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. వైద్య అధికారుల సమన్వయ సహకారంతో జిల్లాలో గర్భస్థ మరణాలను నియంత్రించాలన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు ఆరోగ్యం, పోషక ఆహార ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. రక్తహీనత నివారణ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలలో హృద్రోగాల నిర్ధారణకై సంబంధిత 2డి ఎకో పరీక్ష నిర్వహించేందుకు అవసరమగు సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ వైద్యాధికారులు శ్రీనివాస్ సురేష్ సౌమ్య సరోజ నయన రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న జర్నలిస్టు నేత మామిడి సోమయ్య



**షణ్ముఖ వెలుగు గండి మైసమ్మ ప్రతినిధి నవంబరు 06** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య బుధవారం కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కు చెందిన పలువురు జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు. కొండగట్టు అంజన్న కు ప్రత్యేక పూజలు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య బుధవారం కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం తో తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు. యాదాద్రి ఆలయ దర్శనం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య కుటుంబ సమేతంగా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భువనగిరి సమీపంలో నూతనంగా నిర్మించిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.

# ముగిసిన చెస్ జోనల్ పోటీలు





**షణ్ముఖ వెలుగు కాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి నవంబరు 06 :** స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో" నల్లుల శివ సౌజన్య%శీ% తో" స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి చెస్ పోటీలు మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ వారు నిర్వహించారు. ఈ టోర్నమెంటు ను ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ ఫణి రాజ్, తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్ లు ప్రారంభించగా, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు రాష్ట్ర స్థాయికి ఎంపికైన చెస్ క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. ఈ టోర్నమెంట్ లో 80 మంది చదరంగం క్రీడాకారులు (వివిధ జిల్లాల నుండి చెస్ ఎంపికైన క్రీడాకారులు )అన్ని విభాగాల నుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ సేవాకర్త నల్లుల శివ,దామెర్ల రమా సిద్దయ్య కాంగ్రెస్ మందమర్రి టౌన్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ చైర్మన్ ఈగ కనకయ్య చీఫ్ ఆర్బిటర్ ఎ కల్పన పిఈటి కె కుమార్, ఆర్గనైజర్ ఎ. శ్రీనివాస్, నల్లుల శంకర్, ఆసిఫాబాద్ జిల్లా చెస్ జాయింట్ సెక్రటరీ రవీందర్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వెంకటేష్ ప్రైవేట్ గవర్నమెంట్ స్కూల్ లా పిడి పిఈటి లు పాల్గొన్నారు.

**విజేతలుగా అండర్ -14 గర్ల్స** డి శ్రీ హర్షిణి,(టిజిఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మంచిర్యాల ) ఎం తరుణి (విబిహెచ్ ఎస్ మంచిర్యాల ) అఫియా కాతూన్ (లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ) ఎ అద్వైత (ఆదిలాబాద్) కె అలేఖ్య (కెబి ఆసిఫాబాద్ )

**అండర్ -14 బాయ్స్** విజేతలుగా బి అవినాష్ విబిహెచ్ మంచిర్యాల ఎం భువన రిషి( సేయింట్ థెరిసా మంచిర్యాల) యూ అశ్విత్ (ఆదిలాబాద్ ) ఎం యువన్ చారి (ఆదిలాబాద్ ) బి ప్రీతం రాజ్ (మిమ్స్ మంచిర్యాల)

**అండర్-17 గర్ల్స్ విజేతలుగా**

డి దివ్య (టిఎస్ ఎం ఎస్ కెబిఎ ఎస్ ఎఫ్ మంచిర్యాల రషీకేతన్ (ఆదిలాబాద్ ) ఎం సుప్రియ జె.రాజహంస ఎ. అమూల్య (రెవిలేషన్ మంచిర్యాల **అండర్-17 బాయ్స్ విజేతలుగా** కె సాత్విక్ (ఎం జెపి నిర్మల్ ) పి గౌతమ్ ఎస్ సుద్దుదన్ వి మయూర్ కైవల్య రామ్ (కేంద్రీయ విద్యా మంచిర్యాల) ఇ యశ్వంత్ (కృష్ణవేణి హైస్కూల్ మంచిర్యాల) లు విజేతలుగా నిలిచారు

## మరిపెడ మున్సిపల్ కమీషనర్ ను కలసిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబరు 06:** మరిపెడ మున్సిపల్ నూతన కమీషనర్ నరేష్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేశారు, అనంతరం మున్సిపల్ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల గురుంచి కమీషనర్ తో ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం చొరవ చూపాల్సిందిగా కోరారు, అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఎండీ అఫ్సర్,మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ అజీజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధసిరి కృష్ణమూర్తి,సూరబోయిన మల్లయ్య, అజయ్ చారీ బయ్య లింగయ్య,ఉపేందర్ రమేష్, కొర్వి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కథలా పూర్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ డ్రైవర్ అరెస్టు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి నవంబరు 06:** సాయంత్రం నాలుగు గంటల సమయంలో మెట్ పల్లి ఎమ్మార్వో ఆదేశానుసారం రాజకుమార్ సిబ్బంది తో కలిసి మెట్ పల్లి శివారులోని వట్టి వాగు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కోరుట్ల నుండి నిజామాబాద్ వైపు లారీ నంబర్ ఎం.హెచ్ 43 వై 9494 గల అనుమానాస్పదంగా వస్తున్న లారీని ఆపి తనిఖీ చేయాగా అందులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక ఉండగా లారీ డ్రైవర్ ను విచారించగా తన పేరు ఆలకుంట కుమార్ నివాసం ఆర్మూర్ అని తెలుపుతూ తాను కథలా పూర్ నుండి అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను దొంగతనంగా తీసుకొని వచ్చుచుండగా ఆపి అట్టి ఇసుకతో ఉన్న లారీని లారీ ఓనర్ కం డ్రైవర్ ను తదుపరి చర్యల నిమిత్తం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా పోలీసులు రాజకుమార్ తో దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com